
# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 70 పేజీలు - 6 ఆదివారం 02 ఫిబ్రవరి 2025


## ఆర్అండ్‌బీ సీఈలకు బాధ్యతలు



**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 1:** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖలో ఇటీవల చీఫ్ ఇంజినీర్లుగా పదోన్నతులు పొందిన ఐదుగురు అధికారులకు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్ తిరుమల (పరిపాలన), టీ జయభారతి (లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిసమ్ ప్రాంత రోడ్లు), టీ రాజేశ్వర్‌రెడ్డి ( రైల్వేసేఫ్టీ పనులు, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ ప్రాజెక్టులు, ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టులు, సీఆర్ఐఎఫ్), జీ చిన్న పుల్లదాసు (మెంబర్ ఆఫ్ కమిషనరేట్ ఆఫ్ టెండర్స్), డీ శ్యామ్‌కుమార్‌కు (గ్రామీణ రోడ్లు, ఎస్సీఎస్‌డీఎఫ్) బాధ్యతలను అప్పగించారు.





## దేశమంటే మట్టి కాదోయ్..
# దేశమంటే మనుషులోయ్

● గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్ ● రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన ● వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ ● చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ● రైతుల కోసం మరో కొత్త పథకం ● కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా ● 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ● అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ ● సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ● 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత ● వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01:** వేతన జీవులకు ఊరట కలిగిస్తూ.. చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబడులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్‌లో నిధులు వివరాలు 2లో

## బడ్జెట్‌లో తెలంగాణకు
# తీవ్ర అన్యాయం

- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి1:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు వివరాలు 2లో

## బిజెపితో సిఎం రేవంత్
# చీకటి ఒప్పందం

- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి1:** జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ వివరాలు 2లో



## తెలంగాణకు గాడిద గుడ్డు
# కేటాయింపు

- బీహార్‌కేమో ఎన్నికల బొనాంజానా
- నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

## ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలపై చర్చ ఏదీ

- పదేల్లుగా పన్నుల రూపంలో రూ.54.18 లక్షల కోట్ల దోపిడీ
- బడ్జెట్ తీరుపై ఎక్స్ వేదికగా మండిపడ్డ కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

## మధ్య తరగతి ప్రజల
# డ్రీమ్ బడ్జెట్

- పేదలు, మధ్యతరగతితో పాటు ఉద్యోగులకు మేలు
- వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01:**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్ధిని వివరించారు. 'ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేదిగా ఉంది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో




గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి వివరాలు 2లో

## దండకారణ్యంలో మరోమారు కాల్పులు

- ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోల హతం

**తొలి అక్షరం/రాయపూర్,ఫిబ్రవరి1:** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు



వెల్లడించారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని వివరాలు 2లో

## బడ్జెట్‌లో తెలంగాణకు
# తీరని అన్యాయం

- ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకే ప్రాధాన్యం
- మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి1:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్‌డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి



వెళ్లాయి. గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారు. భాజపాకు 8 మంది ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బిహార్, దిల్లీ, ఏపీ, గుజరాత్ లకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా? సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా బ్జడెట్‌లో కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారు' అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వే త్వరలోనే కీలక నిర్ణయం మంత్రి పొన్నం ప్రభాకర్...

**తొలి అక్షరం/హైదరాబాద్:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కుల సర్వే లో శాసన సభ లో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకొని ముఖ్యమంత్రి, క్యాబినెట్ మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రక్రియ పూర్తి జరిగింది,దాని కార్యరూపం దాల్చడానికి సంబంధించి ఉదయం నుండి ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి, సహచర మంత్రులం కూర్చొని దానిపై చర్చించడం జరిగింది వర్గీకరణ పై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్ పై డిస్కస్ చేయడం జరిగిందని, రేపు రెండవ తారీఖు ,మూడవ తారీఖు బీసీ కుల సర్వేకి సంబంధించిన సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది 5న సబ్ కమిటీ ఇచ్చిన నివేదికను క్యాబినెట్ ముందు పెట్టడం జరుగుతుందని,తరువాత సభలో చర్చకు పెట్టడం ద్వారా ట్రాన్స్పెన్సీ గా ప్రజాస్వామిక విధానాన్ని ముందుకు తీసుకుపోతం మా నాయకుడు ఉద్దేశ్యం మా పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు..మొదటి సారి ఈ రాష్ట్రంలో జరుగుతుంది.దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలి,అన్నిరకాల అంశాలు చర్చించడం జరిగింది.రేపు ,ఎల్లుండి సబ్ కమిటీ కూర్చొని కుల సర్వే నివేదిక పై చర్చించడం జరుగుతుంది, అనంతరం శాసన సభలో సమావేశం జరుగుతుంది.

## ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలపై చర్చ ఏదీ

- పదేల్లుగా పన్నుల రూపంలో రూ.54.18 లక్షల కోట్ల దోపిడీ
- బడ్జెట్ తీరుపై ఎక్స్ వేదికగా మండిపడ్డ కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01:** యావత్ దేశం ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలతో బాధపడుతుంటే.. ప్రభుత్వం మాత్రం కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసించే పనిలో బిజీగా ఉందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ బ్జడెట్ ప్రజలను మోసం చేసేలా ఉందని వ్యాఖ్యానించారు. భాజపా తీరు 'అనేక పాపాలు చేసిన తర్వాత.. భక్తి మార్గంలో నడవాలనుకుంటున్నట్లుగా' ఉందని ఎద్దేవా చేశారు. 'గత పదేళ్లల్లో మధ్యతరగతి ప్రజల నుంచి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.54.18 లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసింది. ఇప్పుడు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చింది. కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయంతో సగటున ఏడాదికి రూ.80 వేలు ఆదా చేసుకోవచ్చని చెబుతున్నారు. దేశం మొత్తం ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో పోరాడుతుంటే.. మోదీ ప్రభుత్వం మాత్రం ప్రశంసల కోసం తాపత్రయ పడుతోందని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'ఈ బడ్జెట్‌లో యువత ప్రస్తావనే లేదని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామని చెప్పిన మోదీ.. వాళ్లకు కూడా మొండి చేయి చూపించారని ఖర్గే విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన మోదీ ప్రభుత్వం.. ఆ దిశగా ఎలాంటి చర్యలూ చేపట్టలేదన్నారు. 'దళితులు, మైనార్టీలు, వెనుకబడిన వర్గాల వారి పిల్లలకు విద్య, ఆరోగ్యంపై ఎలాంటి ప్రకటన లేదు. ప్రైవేటు పెట్టుబడుల్ని పెంచేందు ఎలాంటి చర్యలు లేవు. ఎగుమతులు, పన్ను శ్లాబుల వివరాలను హైలెట్ చేయడం ద్వారా తమ వైఫల్యాలను కేంద్రం ప్రభుత్వం కప్పిపుచ్చే ప్రయత్నం చేసింది' అని ఖర్గే విమర్శించారు. కేంద్ర బడ్జెపై ఆర్థికశాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం స్పందించారు. చాలా పథకాలు ప్రభుత్వ సామర్థ్యానికి మించి ఉన్నాయని వ్యాఖ్యానించారు. ' తాజా బ్జడెట్‌లో కొత్త పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా చేర్చారు. కానీ, అందులో చాలా పథకాలు ప్రభుత్వ సామర్థ్యాన్ని మించి ఉన్నాయి' అని చిదంబరం మీడియాతో అన్నారు. 'పన్ను చెల్లించే మధ్య తరగతి ప్రజలను, బిహార్ ఓటర్లను బ్జడెట్ ఆకర్షించింది. ఈ బ్జడెట్‌తో ఉద్యోగులు సంతోషంగా ఉంటారు. ప్రజా కార్యకలాపాల నిర్వహణ కష్టతరమవుతుంది' అని చిదంబరం పేర్కొన్నారు. చిదంబరం గతంలో పలుమార్లు ఆర్థిక మంత్రిగా సేవలందించిన విషయం తెలిసిందే.

## దండకారణ్యంలో మరోమారు కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ మావోయిస్టులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో.. డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టీఎఫ్ బలగాలు యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి మావోయిస్టులను హతమార్చారు. ఉదయం 8.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అడవుల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.కున్నారు.

## దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫైనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్స్‌లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బ్జడెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్రంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

- బీహార్‌కేమో ఎన్నికల బొనాంజానా
- నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి1:** తెలుగు కోడలైనా కాని.. నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణపై ప్రేమ చూపలేదని టీపీసీస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణకు నిర్మలా సీతారామన్ గాడిదగుడ్డు కేటాయించారన్నారు. తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కేవలం బీహార్‌ఎన్నికల కోసమేనంటూ.. అందుకే బీహార్ నజరాణాలు ప్రకటించారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని.. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తుందని తెలిపారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ కేంద్ర బ్జడెట్ ను ఉపయోగించుకుందని... దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బ్జడెట్ లో అందరికి సమానంగా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ నుంచి 40 వేల కోట్ల రూపాయిలు జీఎస్టీ కేంద్రానికి కడుతున్నామని.. కాని తెలంగాణకు బ్జడెట్ లో నిధులను ఎందుకు కేటాయించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో వివక్ష చూపడం అన్యాయన్నారు. నిర్మలమ్మ తన ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. అని నిర్మలమ్మను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ కు ఎన్నికల సమయంలో ప్రధాని మంత్రి, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ లు కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ కు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసినా.. బీజేపీ మాత్రం స్వార్థ పూరితంగా వ్యవహరించిందన్నారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఐటీఐఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నా కూడా కనీసం వాటి పేరును కూడా ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్రం ... తెలంగాణ కు అవసరమైన అంశాలలో సహకారాన్ని

## మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి.తెలంగాణకు ఎమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ధి చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణలు తీసుకొచ్చినా.. దాని లబ్ధి తెలంగాణకి, ప్రజలకు ఉంటుంది. ఇప్పటికే అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిని, నిధుల వాటాను కూడా బడ్జెట్లో పెంచారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10వేల కోట్లు రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్‌కు అమృత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది. స్వనిధి పథకం కింద రాష్ట్రంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్‌కు లబ్ధి చేకూరుతుంది. ఇప్పటికే ఈ పథకం కింద రాష్ట్రంలో 7.5లక్షల మంది లబ్ధి పొందారు. గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తామని బ్జడెట్‌లో కేంద్రం ప్రకటించింది. దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న గిగ్ వర్కర్స్‌కు ఎంతో మేలు జరుగతుంది' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## బిజెపితో సిఎం రేవంత్ చీకటి ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి డీల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బ్జడెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తుంటే.. తెలంగాణ బీజేపీ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు నిధులు తేలేని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్

- రెండ్రోజుల పాటు ఢిల్లీలో మకాం



**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి1:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం ఆయన ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 3 వ తేదీతో ప్రచారం ముగుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తరపున ప్రచారంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఢిల్లీలో కూడా కాంగ్రెస్ కర్ణాటక, తెలంగాణ తరహాలోనే గ్యారంటీలతో కూడిన హామీలు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే గెలుపే లక్ష్యంగా తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలపై అక్కడి ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు. మరోవైపు ఎపి నుంచి సిఎం చంద్రబాబు నాయుడు కూడా ఎన్డీయే ప్రభుత్వం తరపున ఢిల్లీలో ప్రచారానికి సిద్ధమయినట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో తెలుగు రాజకీయ నేతలు ప్రచారం కీలకంగా మారనుంది.

# బీసీ రాజకీయ యుద్ధభేరినీ విజయవంతం చేయాలి

● మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (వి. సైదులు), ఫిబ్రవరి 1:** మానుకోట జిల్లా తెలంగాణ ఉద్యమకారులు నేడు జరగబోయే బీసీ రాజకీయ యుద్ధభేరికి వరంగల్ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ కి బీసీ ఉద్యమకారులు ప్రతి ఒకరు స్వచ్ఛందగా పాల్గొని సభ ను విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వలు పిలుపునిచ్చారు.

# పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**తొలి అక్షరం/మహబూబాబాద్ ఫిబ్రవరి 1:** మహబూబాబాద్ పట్టణంలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయం (కా..దుస్సా చేరాలు నగర్) నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్‌లో జిల్లా నూతన కార్యవర్గాన్ని 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గాన్ని పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ ప్రకటించారు. జిల్లా నూతన కార్యవర్గం అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి: బాణోత్ దేవేందర్, సహాయ కార్యదర్శి వినోద్, కోశాధికారి ఎ నూతన్, సభ్యులు హనుమంతు సాగర్, రాంబాబు, సౌజన్య, సందీప్, కో ఆప్షన్ అదేవిధంగా ఈ కౌన్సిల్ లో జిల్లా విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యక్రమాలను, పలు విధాల తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించుకోవడం జరిగిందని జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులు నవీన్ దేవేందర్ లు పాల్గొన్నారు

# లక్ష డప్పుల వేయి గొంతులు.. పోస్టర్ ఆవిష్కరణ



**పెద్దవంగర ఫిబ్రవరి 1(తొలి అక్షరం):** మండలం లోని అంబేద్కర్ సెంటర్ లొ జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లొ లక్ష డప్పుల రే గొంతుల కోఆర్డినేటర్ పాటమ్మ రాంబాబు యాసారపు ఆధ్వర్యంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి ఏడో తారీఖున హైదరాబాదులో లక్షల డబ్బులు వేల గొంతులు భారీ సంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేయడానికి గ్రామాల నుండి మాదిగలు డప్పులతోని తరలివాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహం ముందు గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఈదురు యాకయ్య. ఎంఈఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు,ఐలయ్య.ఎంపిటిసి సోమారపు ఐలయ్య. , రావి చెట్టు ఉపేందర్.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ధర్మారపు నాగన్న. గద్దల శ్రీకాంత్ మాదిగ, గణపురం అనిల్ మాదిగ, చిలక బిక్షపతి మాదిగ, మోహన్ మాదిగ, గోపి కుమార్ మాదిగ, దంతాలపల్లి జనార్ధన్ మాదిగ, బబ్బులు, శ్రీకాంత్ , జలగం శ్రీను, జలగం మొహమ్మద్, సైదులు, వెంకన్న మాదిగ, పరుశురాం, సుంకరి ఎల్లయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ సర్వేకు పట్టణ ప్రజలు సహకరించాలి

**తొలి అక్షరం/కోరుట్ల ఫిబ్రవరి 1:** మెట్ పల్లి పట్టణంలో సర్వే ఆఫ్ ఇండియా టీం సభ్యులు చేపట్టిన మాస్టర్ ప్లాన్ డ్రోన్ సర్వే శనివారం మొదలు కాబడినది.ఇట్టి సర్వేను మున్సిపల్ కమిషనర్ శ్రీ టి. మో హన్ ప్రారంభించినారు.సర్వేకు అవసరమగు



మెయిన్ పాయింట్స్ గుర్తించుట ప్రారంభమైనది అలాగే సిబ్బందిని కూడా కేటాయించడం జరిగినది. కావున మాస్టర్ ప్లాన్ డ్రో న్ సర్వేనకు పట్టణ ప్రజలు సహ కరించగలరని మున్సిపల్ కమిష నర్ కోరారు. ము న్సిపల్ కమిషనర్ శ్రీ టి.మోహన్ సర్వే ఆఫ్ ఇండియా టీం సర్వేయ ర్ శ్రీ వి. గోపాల్ రావు టీం మెంబర్స్ ఈ.ఫిలిప్స్ రాజ్ కె .ఈశ్వరయ్య టి పి ఓ రాజేంద్రప్రసాద్ మరియు ము న్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# 7న జరగబోయే లక్షడప్పులు వేల గొంతులు' కార్యక్రమం విజయవంతం చేయండి

● పోస్టర్ ఆవిష్కరించిన, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ సంఘాల నాయకులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఫిబ్రవరి 01:** 30 ఏళ్లకు పైబడి మాదిగలు మాదిగ ఉపకులాలు చేసిన పోరాటపటిమాకు, ఆగస్టు ఒకటి 2024 సుప్రీంకోర్టు,ఎస్సీ వర్గీకరణ అమలు చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని వెలువరించిన తీర్పును వెంటనే అమలు చేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఈ నెల 7 న హైదరాబాదులో జరిగే 'లక్ష డప్పులు.. వేల గొంతులు' మాదిగల భారీ ప్రదర్శనకు మాదిగలు మాదిగ ఉప కులాలు తరలిరావాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7 నాడు జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులు మహా ప్రదర్శనను తొర్రూర్ మండలం నుంచి వేలాదిగా డప్పులతో బయల్దేరి విజయవంతం చెయ్యాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల ఆకాంక్ష ఫలించిందని భావించామని, అయితే కొందరు స్వార్థపరులు బహిరంగంగా వ్యతిరేకించడం సరైనది కాదన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే దుష్టశక్తుల గుండెల్లో మాదిగ డప్పుల మోతలతో ఉక్కిరిబిక్కిరి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాటమ్మ రాంబాబు, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు, సోమారపు ఐలయ్య మాదిగ, దళిత రత్న గుండాల నరసయ్య, తొర్రూర్ ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య మాదిగ, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాదిగ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాదిగ, ఎం వి ఎఫ్ సీనియర్ నాయకులు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, వెంకన్న మాదిగ, నకెర కంటి వెంకన్న మాదిగ, మల్లేష్ మాదిగ, ధర్మారపు నాగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఫిజికల్ సైన్స్ ప్రతిభ పోటీల్లో ద్వితీయ స్థానంలో నాచినపల్లి పాఠశాల విద్యార్థి రిషిక్




**తొలిఅక్షరం/ఫిబ్రవరి 1,(నర్సంపేట):** దుగ్గొండి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ షో నిర్వహించారు రాష్ట్ర విద్యాశాఖ మరియు ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తం గా మండల స్థాయి ఫిజికల్ సైన్స్ పోటీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దుగ్గొండి మండల కేంద్రంలోని నాచినపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి రిషిక్ ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో భాగంగా మండల సెకండ్ ర్యాంకు సాధించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయుడు గైడ్ టీచరు కే సుధీర్ కుమార్,సలహా సూచన మేరకు సదరు విద్యార్థి తన ప్రదర్శన ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మండల్ లెవెల్ సెకండ్ ర్యాంకు సాధించారు.విద్యార్థిని మరియు పాఠశాల గైడ్ టీచర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి మరియు ఉపాధ్యాయు ల బృందం విద్యార్థి.రిషిక్ నీ అభినందించడం జరిగింది.ఈకార్యక్రమంలో,మధుసూదన్, శ్రీనివాస్,పిట్టలగీత,కమలాదేవి,సుమలత,తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# లంబాడి హక్కుల పోరాట సమితి నిరసన దీక్ష ప్రారంభం

● లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష ● నిరసన దీక్షకు సంఘీభావం తెలిపీ దీక్ష శిబిరంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ● కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంకాయల నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్ ● శ్రీ సంత్ సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని బంజారాల నిరాహార దీక్ష

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి01:** కోట్లాదిమంది బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సంత సేవాలాల్ సంచార జాతి అయిన బంజారా జాతిని చైతన్యపరచిన మహానుభావుడు అని, బంజారాల జీవితాలలో మార్పు తీసుకువచ్చిన మహానీయుడని, బంజారాల జీవితాలు బాగుపడాలని దిశగా గొప్ప ప్రయత్నం చేసిన బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు జరిపి, సెలవుదినంగా ప్రకటించాలనే కోరిక న్యాయమైనదైన అంటూ ప్రభుత్వాలు ఒకసారి ఆలోచించి సెలవు దినంగా ప్రకటించే నిర్ణయం తీసుకోవాలని షాద్నగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. షాద్నగర్ పట్టణంలోని మండల పరిషత్ ఆఫీసు ఎదురుగా నియోజకవర్గ బంజారా లందరూ పార్టీలకతీతంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజైన ఫిబ్రవరి 15వ తేదీని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఈరోజు ఒక్కరోజు నిరసన నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ దీక్ష శిబిరానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ఒక మహోన్నతమైన వ్యక్తి అని, బంజారా లందరూ ప్రతి సంవత్సరం శ్రీ సేవాలాల్ జయంతిని అద్భుతంగా నిర్వహించుకుంటారని, ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, బంజరాల జీవితంలో మార్పులు తెచ్చిన మహానుభావుని జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని బంజారాల కోరిక న్యాయమైనదైన అంటూ, శ్రీ సంతు సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15వ తేదీని సెలవు దినంగా ప్రకటించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యాదవ్, వంకాయల నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ తో పాటు, లంబాడి హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్, లంబాడి యొక్క పోరాట సమితి నాయకులు, నియోజకవర్గ బంజారాలను పాల్గొన్నారు.



# జీఎంపీఎస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

● ప్రతి సొసైటీకి పశుగ్రాసం కోసం 10 ఎకరాల భూమి కేటాయించాలి



**పెద్దవంగర ఫిబ్రవరి 1(తొలి అక్షరం):** గొర్రెల మేకల పెంపకదారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జీఎంపీఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. శనివారం పెద్దవంగర అంబేద్కర్ చౌరస్తాలో గొర్రెల, మేకల పెంపకం దార్ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ని మండల కమిటీతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రెండో విడత గొర్రెల పంపిణీ నగదు బదిలీ చేయాలని, పశు వైద్యశాలలో ఖాళీలను గుర్తించి గొల్ల కురుమలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని, గొర్రెలు మేకల పశుగ్రాసం కోసం ప్రతి గ్రామంలో సొసైటీకి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు వృద్ధాప్య పెన్షన్ అందించాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొల్ల కురుమలకు రూపాయలు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. యాదవులు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాలలో రాణించాలని, త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలోముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మనబోయిన యాకయ్య, మండల అధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, మండల ప్రధానకార్యదర్శి కందుల బుచ్చన్న, ఉపాధ్యక్షులు కందుల శ్రీశైలం, కోశాధికారి కుమ్మరి రామ్మూర్తి, ముఖ్యసలహాదారులు కసరబోయిన కుమారస్వామి, కూకట్ల వీరన్న,ఎరసాని రామ్మూర్తి, ఆవుల మహేష్, భారీ విక్రమ్,సలహాదారులు నిమ్మల వీరన్న, ఊడుగుల రమేష్, కందుల యాకరాజు, పల్లె కొమురయ్య, ఉడుత వెంకన్న, గజ్జి వేణు, సోమయ్య, వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ కమిషనర్ సునీతను కలిసి సన్మానించిన పట్టణ కాంగ్రేస్ నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి01:** షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం నూతన మున్సిపల్ కమిషనర్ సునీతను షాద్ నగర్ కాంగ్రెస్ నేతలు శాలువాతో, పూలబొకే తో స్వాగతించి సన్మానించారు. సన్మాన కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్ , కాంగ్రెస్ మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రాహీం, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, శ్రీశైలం గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.ఆమేర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రేస్ నాయకులు పట్టణ అభివృద్ధికి సహకరించాలని, పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించి, సమస్యలను పరిష్కరించాలని, ఆమెను కోరారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

● న్యూడెమోక్రసీ ఎస్‌డిఎల్‌సి కార్యదర్శి చిర్ర యాకన్న

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఫిబ్రవరి01:** ప్రజా సమస్యల పరిష్కారానికై చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దంతాలపల్లి ఎస్డిఎల్సి కార్యదర్శి చిర్ర యాకయ్య పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా.. ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని,ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ఫిబ్రవరి 20న రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కు ప్రతి ఒక్కరూ తరలిరావాలని కోరారు.యాకన్న,లక్ష్మి, సుగుణమ్మ,సాయి,రమేష్,మల్లమ్మ,అమ్మి తదితరులు ఉన్నారు.



# లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కన్నా... ఒక కౌగిలింత పెద్దదయ్యిందా

**● 38 ఏళ్ల రాజకీయం జీవితం, ఒక్క కౌగిలింతతో అందె బాబన్నను అందలమెక్కిస్తుందా? ● రాసే రాతలు... ఆశ్చర్యపోతున్న ప్రజలు ● అసలు సమస్య గాలికి.. కౌగిలింత సమస్య ప్రజల్లోకి ● సమాజంలో నిన్న మొన్న దోస్తాన్ చేసిన వారే చట్టాపట్టాలేసుకొని తిరుగుతుంటే... 38 ఏళ్ల తెలుగుదేశం పార్టీ రాజకీయ అనుబంధం ఒక్క కౌగిలింతకు చేటు తెచ్చిందా? ● అందె బాబయ్య రేవంత్ రెడ్డి కౌగిలింత సమస్యపై ముదిరాజ్ సంఘం నాయకులు ● ముదిరాజ్ సంఘ పరంగా, పార్టీలపరంగా అందే బాబయ్య బాహుబలి లాంటోడు ● ఎంతమంది కట్టప్పలు వచ్చినా ఆయనని ఏం చేయలేరు: పసుల ప్రశాంత్ ముదిరాజ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి01:** 38 ఏళ్ల రాజకీయ ప్రస్థానం, ఒకటో రెండో పార్టీలు మారిన మొక్కవోని ధైర్యం, ప్రజలతో సాన్నిహిత్యం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం, పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన బలం, కుల సంఘంలో ఆయనకున్న గౌరవం, ఒక కుల పెద్దగా ఆయన పట్ల కుల సంఘం నాయకులు చూపే అభిమానం, వెరసి 38 సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీలో తెలుగుదేశం పార్టీ అంటే బక్కని నరసింహులు తర్వాత అంత పేరు ప్రఖ్యాతలుగాంచిన అందే బాబన్న, అప్పుడు తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అనుబంధం కలిగి ఉండడం సహజమే అని అందె బాబయ్య కాంప్లెక్స్ లో జరిగిన పాత్రికేయ సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడారు. పాత్రికేయ సమావేశంలో పసుల ప్రశాంత్ ముదిరాజ్, తాలూకా ముదిరాజ్ యువత సంఘం అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘ పరంగా, పార్టీలపరంగా అందె బాబయ్య బాహుబలి లాంటోడని, ఎంతమంది కట్టప్పలు వచ్చినా ఆయనను ఏం చేయలేరని, ఒకవేళ అంజయ్య బాబయ్య నిజంగానే తప్పు చేస్తే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ముందుకు వచ్చి అంతే బాబయ్యను విమర్శించవచ్చు కానీ, ఎవరో కొందరు ఊరు పేరు తెలియని వాళ్ళు ఆయనపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తున్నామని, ఆయన వ్యవహారం వారికి నచ్చలేదన్నట్లు వ్యవహరించడం, దమ్ము ధైర్యం ఉంటే ముందుకొచ్చి మాట్లాడాలని అన్నారు. ప్రస్తుతం బిజెపి పార్టీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కొనసాగుతున్న అందె బాబయ్య నిన్న మొగిలిగిద్దలో జరిగిన 150వ పాఠశాల వార్షికోత్సవంలో ఒక పూర్వ విద్యార్థిగా, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, ముఖ్యమంత్రిని కలుసుకుని లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పనులు చేయాలని ఒక వినతి పత్రం ఇవ్వగా, తెలుగుదేశం పార్టీలో ఉన్న పాత అనుబంధంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా ఏళ్ల తర్వాత అందె బాబయ్య ను చూసి సంతోషంతో కౌగిలించుకోగా ఆ విషయానికి సంబంధించి కొంతమంది రాజకీయంగా అందే బాబయ్య జీవితం అన్యాయమైపోయిందంటూ, ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు అవాకులు చెవాకులు పేలుతూ ఆయనపై ఇష్టం వచ్చిన రీతిలో ఆ విషయాన్ని భూతద్దంలో చూస్తూ ఆనందిస్తున్నారు. రాజకీయంలో నిత్యమిత్రులు నిత్య శత్రువులు లేనప్పటికీ జాతీయ పార్టీ తరఫున తమ నియోజకవర్గానికి వచ్చిన ముఖ్యమంత్రికి లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు సంబంధించి వినతిపత్రం ఇవ్వడం తప్పా అంటూ ముదిరాజ్ సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీలో పనిచేసిన అనుబంధంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందె బాబన్నను కౌగిలించుకోవడం తప్పా అని ముదిరాజ్ సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఎంతమంది వెన్నుపోటు దారులు ఆయనను ఎదగనీయకుండా చేసిన, ఆయన చేసిన సమాజ సేవలకు, ప్రజానీకంలో ఆయనకున్న ఆదరణకు , ఎవరి మనసును కూడా నొప్పించుకుని విధంగా నడుచుకొనే అందె బాబన్నకు సమాజంలో పెరుగుతున్న పరపతిని చూసి ఓర్వలేక కొంతమంది చేస్తున్న వికృత చేష్టలకు కాలమే సమాధానం చెబుతుందని ముదిరాజ్ సంఘం నాయకులు హెచ్చరిస్తున్నారు. షాద్నగర్ నియోజకవర్గానికే తలమానికంగా మారనున్న లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పనులు ప్రారంభించాలని వినతిపత్రం ఇవ్వడానికి వెళితే రేవంత్ రెడ్డి కౌగిలించుకున్న విషయాన్ని భూతద్దంలో చూపించి ప్రజలను విస్మయానికి గురిచేస్తూ మీరేం సాధిస్తారని ముదిరాజ్ సంఘం నాయకులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ గురించి వినతిపత్రం ఇవ్వడం తప్పా, లేక పాత అనుబంధాన్ని గుర్తు పెట్టుకొని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతే బాబన్నను కౌగిలించుకోవడం తప్పా? నిర్ణయించాల్సింది ప్రజలు కానీ వ్యతిరేక భావజాలం కలిగిన ఏ కొద్దిమందో కాదు అని, కలియుగంలో చేసిన తప్పుకు ఎప్పటికప్పుడు శిక్ష ఉంటుంది, ఎవరి శిక్షను వారే అనుభవిస్తారని ముదిరాజ్ సంఘ సభ్యులు అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛ స్వతంత్ర హక్కులు కలిగి ఉన్నారని ప్రజల తరఫున ప్రజా సంక్షేమానికి అవసరమయ్యే ఒక లక్ష్మీదేవిపల్లి అతిపెద్ద రిజర్వాయర్కు సంబంధించి వినతిపత్రం ఇవ్వడం అందె బాబన్న చేసిన తప్పా, ఆయనపై ఇలాగే బురద చలితే తస్మాత్ జాగ్రత్త అంటూ ముదిరాజ్ సంఘం నాయకులు హెచ్చరించారు. తాలూకా అధ్యక్షుడు మంగ వెంకటేష్, మున్సిపాలిటీ తాలూకా యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ, పసుల ప్రశాంత ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, మత్స్యకార సంఘం అధ్యక్షుడు పద్మ కృష్ణ ముదిరాజ్, సాయి ముదిరాజ్, రాజు ముదిరాజ్, రఘు ముదిరాజ్, శ్రీశైలం ముదిరాజ్ పాల్గొన్నారు.

# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర బృందం

**● డాక్టర్ కవిత,డాక్టర్ శక్తి మాల్విక**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి01:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ కమ్యూనిటీ కమ్యూనిటీ హాస్పిటల్ ను కేంద్ర బృంద సభ్యులు ఆ డాక్టర్ కవిత మరియు డాక్టర్ శక్తి మాల్విక, షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిని సందర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ వైద్య ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం కారిక్రమం అందు నడిచే, వైద్య ఆరోగ్య కార్యక్రమా లు ఎలా నడుస్తున్నాయని, ఆ యొక్క తనిఖీ బృందం, తనిఖీ చేసారు. కేంద్ర వైద్య ఆరోగ్య కార్యక్రమం జాతీయ క్షయ నిర్మూల కార్యక్రమం గురించి, జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమం గురించి, జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము గురించి, జాతీయ కుటుంబ నియంత్రణ కార్యక్రమం గురించి, జాతీయ బోధకాల నివారణ కార్యక్రమం గురించి జాతీయ మలేరియా నివారణ కార్యక్రమం గురించి షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ మాధవి మరియు ఆస్పత్రి డాక్టర్లతో, ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. హెల్త్ మానేజ్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్ (ఆహ్ ఆమ్ ఐ ఎస్) ఈ యొక్క కేంద్రం వెరిఫై చేశారు. తదుపరి ఆసుపత్రుల్లోని థియేటర్ను ,



వార్డులను ఫార్మసీని , ల్యాబ్ ను, ఓ.పీ సేవలను, డయాలసిస్ సెంటర్ ని పరిశీలించారు. హాస్పిటల్ డాక్టర్లు డాక్టర్ మాధవి, డాక్టర్ విజయ్ కుమార్ ను, డా అరవింద బాస మరియు ఇతర వైద్యాధికారులు, హాస్పిటల్ సిబ్బంది ఆ కేంద్ర ప్రభుత్వ బృందం అడిగిన ప్రశ్నలకు సమాధానం మరియు వాళ్ళు ఇచ్చిన చెక్ లిస్ట్ ఫిల్ చేసి పూర్తి సమాచారం నివేదికను అందించారు. ఈ విధంగా కేంద్ర బృంద సభ్యులు తెలంగాణ రాష్ట్రానికి దక్కాల్సిన ఎన్హెచ్ఎం నిధులను సకాలంలో విడుదల అయ్యే విధంగా కేంద్ర



ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని సందర్భంగా తెలియజేశారు. ఇక కార్యక్రమంలో షాద్నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా ప్రోగ్రాం అధికారి ఎన్ హెచ్ ఎం అక్రమ, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, డాక్టర్ మాధవి, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అరవింద, డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ సుప్రజ, డాక్టర్ ఆంజనేయులు డాక్టర్, డాక్టర్ హర్షిత, డాక్టర్ పుష్పాంజలి మరియు ఫార్మసిస్ట్ సునీత, నర్సింగ్ సూపర్ ఇండియన్స్ హేమలత, భారతి మరియు విజయలక్ష్మి హెడ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ నందకిషోర్, స్టాఫ్ నర్స్ వినీత మరియు అన్వర్, శ్రీశైలం, రవి కుమార్, శేఖర్ శానిటైజర్ సూపర్వైజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలందరూ ఎంతో అనుభవ ఉపాధ్యాయుల వలె పాఠాలు బోధించారు




**● కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ● ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు విద్యార్థులకు బహుమతులు ● కృష్ణవేణి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి01:** పిల్లలు అందరూ ఎంతో అనుభవ ఉపాధ్యాయుల వలె బోధించారు అని ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ రఫత్తు సుల్తానా అన్నారు. స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ కాలనీ షాద్ నగర్ లో నేడు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యానులుగా తమ తమ పాత్ర పోషించారు. ప్రిన్సిపాల్ గా బ్రాహ్మణి వైస్ ప్రిన్సిపాల్ గా సాత్విక, జిల్లా కలెక్టర్ గా అంజలి, ఐఏఎస్ ఆఫీసర్ గా నైథిక్, ఎడ్యుకేషన్ మినిస్టర్ గా అఖిల, డి.ఇ.ఒ గా సనా మరియు ఎంఇఓ గా క్రిష్ణ ప్రియ వ్యవహరించారు. ఇందులో విద్యార్థులు చక్కగా తాము నేర్చుకొని తోటి విద్యార్థులకు ఎంతో అనుభవ పూర్వకంగా వ్యవహరించి పాఠాలను బోధించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రఫత్ సుల్తానా గారు మాట్లాడుతూ పిల్లలు అందరూ ఎంతో అనుభవ ఉపాధ్యాయుల వలె బోధించారు అని తెలియపరచారు. నేటి కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.



## రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్సై మురళీధర్ రాజు



**తొలి అక్షరం/కేసముద్రం ఫిబ్రవరి 1:** కేసముద్రం మండలం పెనుగొండ రోడ్ మీద అదిక కూలి లను తీసుకెళ్తున్న ఆటో డ్రైవర్ లకు, ప్రజలకు రోడ్ ప్రమాదాల మీద కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అధిక లోడుతో ప్రజలు వాహనాలు వెళ్లడం ప్రమాదలకు గురవుతూ ప్రాణాలు పోతున్నాయని కుటుంబాలు అనాధల మారుతున్నాయి వాహనాల్లో అధిక ప్రజలను రవాణా చేయకూడదని ముఖ్యంగా ఆటోలో ట్రాలీ ఆటోలో ప్రయాణం ప్రమాదకరమని వారికి తెలిపారు డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం చాలా ప్రమాదమని మద్యం తాగి వాహనాలు నేరమని, తగు జాగ్రత్తలతో వాహనాలను నడపాలని ప్రజల ప్రాణాలను గుర్తుకొంచుకొని వాహనాలను నడపాలని డ్రైవర్లకు హెచ్చరిక చేశారు చెప్పారు,

## క్రిష్ణ చైతన్య-నవీన్ వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుమ్మడి నరసయ్య



**తొలి అక్షరం/బయ్యారం, ఫిబ్రవరి 1:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామం లో వెనిగళ్ళ జగ్గయ్య ఫంక్షన్ హాల్లో జరిగిన గూగులోత్,సక్రు-లక్ష్మి ప్రథమ పుత్రిక క్రిష్ణ చైతన్య - నవీన్ వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుమ్మడి నరసయ్య మర్యాదపూర్వకంగా కలిసి మట్ల కిషోర్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో ఏకధాటిగా ఐదు సంవత్సరాలు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన పేద బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి మనసున్న మహనీయుడు గొప్ప నాయకుడు ఆ దేవుడు గుడిలో దేవుడు ఉంటాడు కానీ ఆ రోజుల్లో పేదల గుండెల్లో నిలిచిన ఆ గొప్ప మహనీయులు నిజాయితీ ని నియోజకవర్గానికి చాటి చెప్పిన గొప్ప నాయకుడు అది కేవలం గుమ్మడి నరసయ్యకే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోని భూక్యా, రవికుమార్ భూక్యా,కాశీరాం తదితరులు పాల్గొన్నారు

## చిన్నగూడూరు వాసికీ వ్యాయామ విద్యా విభాగంలో డాక్టరేట్.!

**తొలి అక్షరం/చిన్న గూడూర్ ఫిబ్రవరి 01:** ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం పరిశోధకుడు గాడిపెల్లి సునీల్ కుమార్ గౌడ్ డాక్టరేట్ పట్టా సాధించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్. కృష్ణంరాజు సునీల్ కుమార్ కీ డాక్టరేట్ ప్రకటించారు. “రిలేషన్షిప్ బిట్వీన్ బాడీ టైప్స్ అండ్ ఫిజికల్ ఫిట్నెస్ వేరియబుల్స్ అమాంగ్ ఇంజనీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్ ఇన్ వెస్ట్ తెలంగాణ” అనే అంశంపై పరిశోధన గ్రంధాన్ని సమర్పించినందుకు డాక్టరేట్ లభించింది. ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్ సీనియర్ ప్రొఫెసర్. పి. వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో పిహెచ్.డి పూర్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి చక్రయ్య - భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు సునీల్ కుమార్ ప్రాథమిక విద్య నుంచి పీహెచ్ డి వరకు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో విద్యను అభ్యసించారు. రాష్ట్ర గవర్నర్, జిల్లా కలెక్టర్ల నుంచి అనేక అవార్డులు, రివార్డులు పొందారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ సబ్జెక్ట్ లో జాతీయ స్థాయిలో నిర్వహించే యూజీసీ నెట్, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సెట్ పరీక్షల్లో అర్హత సాధించారు. ముంబాయిలో ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ కోర్స్ లో ఎన్ఐఎస్ పూర్తి చేసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి మెరిట్ సర్టిఫికెట్ పొందారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ లో ఇరవైకి పైగా రీసర్చ్ ఆర్టికల్స్, జర్నల్స్ తదితర పేపర్ పబ్లికేషన్స్ చేశారు. ప్రస్తుతం జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పరిశోధన పూర్తి చేయడంలో సహకరించిన పిహెచ్డి గైడ్ ప్రో. వెంకట్ రెడ్డి, డిపార్ట్మెంట్ హెడ్, డైరెక్టర్ ప్రో. రాజేష్ కుమార్, ఎడ్యుకేషన్ డీన్ ప్రో.ఎల్.బి. లక్ష్మికాంత్ రాథోడ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్, బిఓఎస్ చైర్మన్ ప్రో. బిడ్ల సునీల్ కుమార్, యూనివర్శిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ ప్రో.కే. దీప్లా, ప్యానెల్ బోర్డ్ ఎగ్జామినర్స్ డాక్టర్. సిద్ధ జగన్ మోహన్, డాక్టర్. పి. సుప్రీయ, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, జేఎన్టీయూ మంథని కళాశాల ప్రిన్సిపాల్ సీనియర్ ప్రొఫెసర్. బి. విష్ణువర్ధన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా కాకతీయ గ్రూప్ అఫ్ స్కూల్ 15వ వారోత్సవాలు

• వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి • హాజిపల్లి రోడ్డులోని ఏవి ఫంక్షన్ హాల్లో వారోత్సవాల కార్యక్రమం





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి01:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని కాకతీయ గ్రూప్ అఫ్ స్కూల్స్ 15వ వార్షికోత్సవ వేడుకలు హాజిపల్లి రోడ్ లోని ఏవి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని స్కూల్ యాజమాన్యం సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవితవ్యాన్ని నిర్ణయించేది పాఠశాలలే నంటూ, ఉత్తమ ఉపాధ్యాయులు గల కాకతీయ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని, ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తారు కానీ వాటిని ఉన్నత స్థాయికి తెచ్చే బాధ్యత తల్లిదండ్రుల పైన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించి పిల్లలకు అవగాహన కల్పించి అన్ని రంగాలలో ముందుండే విధంగా ప్రోత్సహించాలని, ఉపాధ్యాయుల తర్వాత అంతటి గురతరమైన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని, ఉపాధ్యాయులు ఎప్పుడు విద్యార్థుల అభివృద్ధిని కోరుకుంటారని, ఉపాధ్యాయుల మన్ననలు చూరగొన్న విద్యార్థులు ఎప్పుడు ముందంజలో ఉంటారని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా సామర్థ్యం పెంచుకోవాలని, విద్యా వ్యవస్థ ప్రక్షాళన కొరకై ప్రభుత్వాలు కూడా చొరవ తీసుకోవాలని, విద్యార్థుల అభివృద్ధి కొరకై కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు చాలా అద్భుతంగా ఉందని వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల ప్రదర్శన తీరు అందరికీ అర్థమవుతుందని, ప్రతి విద్యార్థికి ఒక్కొక్క రకమైన టాలెంట్ ఉంటుందని, ఉపాధ్యాయులు ఆ విషయాన్ని గ్రహించి విద్యార్థుల్లోని సృజనాత్మకతను బయటకు తీసి విద్యార్థి బంగారు భవితకు బాటలు వేయాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అందె బాబయ్య, నాగిళ్ళ వెంకటేష్ వంశీ, దినేష్ సాగర్ కాకతీయ గ్రూప్ అఫ్ స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు..

**తొలి అక్షరం/సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో మార్కండేయ జయంతి సందర్భంగా లోపలి కోటలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథ్ ఆధ్వర్యంలో లోపలి కోట హనుమాన్ మందిరం నుండి మార్కండేయ మందిరం వరకు మహిళలు సామూహిక కళాశాల ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మార్కండేయ జయంతి సందర్భంగా కళాశాల ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆ మార్కండేయుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆ దేవుని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి రామకృష్ణ నాగారం నర్సింలు గుణాల సత్యం కోల సురేష్ మునిపల్లి మనోహర్ గజం సురేష్ నాగారం పెంటయ్య పోలా మనోహర్ వెంకటేశం పద్మ గణేష్ విశ్వనాథం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుటుంబంకి అండగా నిలిచిన మిత్రులు..

**తొలి అక్షరం/కరీంనగర్:** కరీంనగర్ పట్టణంలో తమతో రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అని భావించి నిత్యం ఓపెన్ జిమ్ లో సాధన చేసే మహేష్ అకస్మాత్తుగా మరణించడంతో కాలనీవాసులు మిత్రులు మహేష్ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది పట్టణ మిత్రుని మరణం తట్టుకోలేక పోయిన వ్యాయామ స్నేహితులు 75,000 రూపాయలు మృతుని కుటుంబానికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ మాతోపాటు వ్యాయామం చేసే మిత్రుడు మరణం మమ్మల్ని ఎంతో బాధించిందని ఆ కుటుంబం కూడా పెద్ద దిక్కును కోల్పోవడం జరుగుతుంది అని వారికి స్నేహితులు కాలనీవాసులు అండగా నిలిచారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమీక్షా సమావేశం

• సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గం ఇంచార్జ్ ఝున్సీ రెడ్డి






**పెద్దవంగర ఫిబ్రవరి 1(తొలి అక్షరం):** తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పెద్దవంగర మండలంలోని ఎల్ బి తండా, బీసీ తండ, చిన్నవంగర.", గ్రామాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాయకత్వం అంటే పదవులు కాదు, బాధ్యతలు అని గుర్తు చేస్తూ, ప్రతి కార్యకర్త పార్టీ కోసం పనిచేసే విధంగా సత్సంకల్పంతో ముందుకు వెళ్లాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అందరి సమస్యలను పార్టీ స్థాయి నుంచి ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.ఎమ్మెల్యే నాయకత్వంలో ఇకపై ప్రతి కార్యకర్త నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలతో నిత్యం సన్నిహితంగా ఉంటూ, వారి సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై నమ్మకాన్ని పెంచాలని అన్నారు. ప్రతి నాయకుడు పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేస్తే మాత్రమే విజయాలు సాధ్యమవుతాయి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ముద్దసాని సురేష్.ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై అడ్డుకట్ట..

• రెవెన్యూ అధికారుల సిబిఎస్ యాక్షన్ ప్లాన్..

• ఇసుక అక్రమ రవాణా చేపట్టినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

• తహసిల్దార్ కోడి చింతల రాజు..





**తొలి అక్షరం/నెల్లికుదురు,ఫిబ్రవరి 01:** మండలం మండలంలోని ఆకేరు వాగు పరివాహక ప్రాంతం నుండి నిత్యం ట్రాక్టర్లతో మహబూబాబాద్ మరిపెడ ,నరసింహారావు పేట, కేసముద్రం, మండలాలకు ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నది పై ది. ఇట్టి విషయంపై స్థానిక రెవెన్యూ అధికారులు సీరియస్ యాక్షన్ ప్లాన్ తీసుకోవడం జరిగింది. తాహసిల్దార్ కోడి చింతల రాజు నేతృత్వంలో అక్రమ ఇసుక రవాణా అడ్డుకట్ట వేసేందుకు జెసిబి లతో ఆకేరు వాగు పరివాహక ప్రాంతంలో కందకాలు (ట్రక్చర్స్) తీయడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజు మీడియాతో మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన వారి పట్ల చర్యలకు తీసుకోవడం పట్ల ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గతంలో అక్రమ ఇసుక రవాణా సాగించిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని, అయినా కానీ తమ పద్ధతిని మార్చుకోకపోవడం మరింత కఠిన చర్యలకు దారితీసిందని, ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్ట వేసేందుకు తీసిన కందకాలను పూడ్చిన కానీ కొత్తగా రవాణా మార్గాలను ఎంచుకున్న కానీ వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు.

## తాత్కాలిక ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన కిన్నెర యాకయ్యను సన్మానిస్తున్న కెవిపిఎస్ నాయకులు

• మండల అభివృద్ధికి కృషి చేయాలి

• కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఫిబ్రవరి01:** నర్సింహులపేట మండల అభివృద్ధికి కృషి చేయాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ అన్నారు.ఇటీవలి కాలంలో తాత్కాలిక ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన కిన్నెర యాకయ్యను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కురంది సురేష్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చుక్క వెంకన్న,మందుల వెంకన్న, నకిరేకంటి నాగరాజు,చుక్క అశోక్,నకిరేకంటి గణేష్,మందుల అశోక్ తదితరులు ఉన్నారు.



## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి అధికారికంగా సెలవు ప్రకటించాలి

• వరంగల్ జిల్లా( లైవ్) లంబాడ ఐక్యవేదిక అధ్యక్షులు మాలోతు దేవేందర్ నాయక్ జాదవ్



**తొలిఅక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గిరిజనుల ఆరాధ్య దైవం సమాజ సంస్కర్త, ధార్మికత నాయకుడైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న, ప్రభుత్వం అధికారికంగా సెలవు రోజు గా నిర్వహించాలని, వరంగల్ జిల్లా లైవ్ (లంబాడ ఐక్య వేదిక) అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్ అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ కేవలం బంజార సమాజానికే కాకుండా మొత్తం హిందూ ధర్మానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అహింసను ప్రాతిపదికగా తీసుకొని హింసను, విడనాడాలని మత్తు పానీయాలను, ధూమపానము శాపమని హెచ్చరించారు. కుల మత, వర్ణ, విభజనలను, నిర్మూలించి సమ సమాజ స్థాపనకు,సమానత్వానికి కృషి చేశారని కొనియాడారు. బంజారాల,గిరిజనుల సంచార జీవనశైలిని స్థిరీకరించి, వ్యవస్థీకృత జీవన విధానాన్ని ప్రవేశపెట్టారు. సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు, సిద్ధాంతాలు,నేటి సమాజానికి కూడా మార్గదర్శకమని ఆయన జయంతి రోజును సెలవు రోజుగా ప్రకటించాలని మాలో దేవేందర్ నాయక్ జాదవ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ ఉత్సవం గిరిజనుల ఆత్మ గౌరవాన్ని, పెంపొందించేలా, సమాజంలోని ప్రతి వర్గానికి సేవాలాల్ మహారాజ్ యొక్క ఆధ్యాత్మిక సామాజిక విశిష్టతను చాటిచెప్పుతుందనీ, ఉపయోగపడుతుందనీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బీ ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మాలోత్ వెంకన్న నాయక్ జాదవ్,అదేవిధంగా అజ్మీర మంగ్యా నాయక్ తండ తండా మాజీ సర్పంచ్ మాలోత్ సరోజ – వెంకట్, మాలోత్ శివలాల్, నెహ్రూ, భూక్య నరేష్, గ్రీన్ చిల్లి రమేష్ , భూక్య సురేష్, వీరన్న, తదితరు బంజారా మిత్రులు పాల్గొనడం జరిగింది.

## వివాహ రిసెప్షన్ వేడుకకి హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

• కునూసూత్ తండ గ్రామ పంచాయితీ చెరువు ముందు తండా.



**తొలిఅక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చెరువు ముందు తండా గ్రామ పంచాయితీకి చెందిన కునుసోతు తండాలో ఫాల్యా శంకర్ –ఈరమ్మ ల కూతురు శిరీష –రవీందర్ ల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి,నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిశ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఎజిపి అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు,ఈదునూరి సాయికృష్ణ,చల్ల శ్రీపాల్ రెడ్డి చల్లా పాపి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు మాధాటీ శ్రీనివాస్,మేర్గు విజయ్, వివాహ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నకొర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి రాజు, బానోతు లచ్చమ్మ, గంగపూరి చంద్రమౌళి గౌడ్, ఆత్మకూరి శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్, చెరువు ముందు తండా మాజీ ఉప సర్పంచ్ హరిలాల్, మాను, తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రతి ఒక్కరూ అక్షరాస్యతను సాధించాలి

• మండల విద్యాధికారి రామ్మోహన్ రావు




**తొలి అక్షరం/నర్సింహులపేట,ఫిబ్రవరి01:** ప్రతి ఒక్కరూ అక్షరాస్యతను సాధించాలని నర్సింహులపేట మండల విద్యాధికారి రామ్మోహన్ రావు అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో బడి బయట పిల్లల గుర్తింపు సర్వేను స్థానిక సీఆర్పీలతో కలిసి నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల ప్రకారం జనవరి 11 నుండి 31 వరకు సిఆర్పిలచే బడి బయట పిల్లల గుర్తింపు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సర్వేలో గుర్తించిన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. దూర విద్య ద్వారా పదవ తరగతిలో అడ్మిన్ అయ్యే విధంగా తల్లిదండ్రులకు చెప్పి విద్య యొక్క ఆవశ్యకతను వివరించి విద్యార్థి చదువుని కొనసాగించాలని కోరారు. 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడిలో విద్యాభ్యాసం పూర్తి చేయాలని 14 సంవత్సరాల లోపు విద్యాభ్యాసం మధ్యలో ఆపినట్లైతే వారిని దూర విద్య ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్లో లో అడ్మిన్ అయ్యేవిధంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు శేషు కుమార్,వీరన్న,రవి,నాగేశ్వరరావు, నరహరి,ఏకాంబరం తదితరులు ఉన్నారు.



# మనం చేసే ర్యాగింగ్ ఇతరుల ప్రాణాలు హరిస్తుంది : సమంత




సమంత ఏమన్నారంటే “రోజులు మారాయి.. అన్నీ అప్‌డేట్ అవుతున్నాయి. మనం 2025లో ఉన్నాం. అయినా మనుషుల్లో మార్పు కనిపించడం లేదు. ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు సైలెంట్‌గా ఉంటున్నారు. ఇబ్బందుల్ని బయటకు చెప్పడం లేదు. తమలో తామే బాధ పడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నాను. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారి నుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి” అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కథానాయిక కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. దీనికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 15న జరిగిన ఈ ఘటన కేరళలో తీవ్ర చర్చకు దారితీసింది. తోటి విద్యార్థుల వేధింపులు, అవమానకర చర్యలు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల ను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.

# సాయిపల్లవికి విశ్రాంతి అవసరం



సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన ‘తండేల్’ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పారు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ “సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబు తో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజు లు బెడ్ రెస్ట్ లి అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు” అని అన్నారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వం వహించిన చిత్రం ‘తండేల్’. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఈ ప్రేమకథలో రాజుగా నాగచైతన్య, బుజ్జిగా సాయిపల్లవి కనిపించనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.

# మూడో పెళ్లికి అమీర్‌ఖాన్ సిద్ధం



బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. ‘ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది’ అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.

# తంగలాన్‌కు అరుదైన అవకాశం

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.





# రష్మిక డెడికేషన్‌కు హాట్సాప్ : విక్కీకౌశల్

మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. విక్కీ కౌశల్ సాయంతో వీల్ ఛైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్దతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌ఛైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంటుండటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు. ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు. రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.